పంతంగి టోల్‌ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు

హైవేపై వాహనాల రద్దీ

- చౌటుప్పల్‌లో ట్రాఫిక్ జామ్

చౌటుప్పల్, జనవరి 12 : పట్టణంలోని 65వ జాతీయ రహదారిపై ఆదివారం వాహనాలు కిక్కిరిసిపోయాయి. సంక్రాంతి పండుగకు పట్టణవాసులు పల్లెబాట పట్టడంతో మూడు రోజులుగా హైదరాబాద్ – విజయవాడ హైవేపై రద్దీ నెలకొంటుంది. చౌటుప్పల్‌లో అదివారం సంత ఉండటంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఒకదాని వెనుక ఒకటి అతి నెమ్మదిగా వాహనాలు కదిలాయి. పట్టణంలో ఫ్లైఓవర్, అండర్‌పాస్ లేకపోవడంతో వాహనాల మధ్య నుంచి స్థానికులు, ద్విచక్రవాహన దారులు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం తర్వాత ఈ పరిస్థితి మరింత ఇబ్బందిగా మారింది. పట్టణంలో మూడు క్రాస్‌ంగ్‌లు ఉండగా.. తంగడపల్లి వైపు వెళ్లే దారిని మూసివేశారు. బస్టాండ్ వద్ద బస్సులు, స్థానికులు రోడ్డు దాటేందుకు వాహనాలు ఆపితే సెకండ్లలో కిలోమీటరు మేర హైదరాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు వాహనాలను క్రమబద్ధీకరించేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దీనికితోడు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో అక్కడక్కడ మట్టికుప్పలు ఉండటంతో సర్వీసు రోడ్ల వెంట స్థానిక వాహనదారులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తాకిడి ఎక్కువగానే ఉంది. టోల్‌ప్లాజా వద్ద ఇరువైపులా 16 టోల్‌బూత్‌లు ఉండగా.. అందులో 11 బూత్‌లను విజయవాడ వైపు తెరిచారు. సాధారణ రోజుల్లో నిత్యం ఈ రహదారి గుండా 35వేల వాహనాలు వెళ్తుంటాయి. ఆదివారం సాయంత్రానికే 83వేల వాహనాలు రాకపోకలు సాగించాయి. వీటిల్లో మూడు వంతుల వరకు కార్లు ఉన్నాయి. గత సంక్రాంతికి రికార్డు స్థాయిలో 77వేల వాహనాలు వెళ్లగా.. ఈ సారి మరో 6వేల వాహనాలు అధికంగా వెళ్లడంతో రికార్డు బ్రేక్ అయ్యింది.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

సూర్యాపేట రూరల్, జనవరి 12: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా భువనగిరిలో బీఆర్ఎస్ పార్టీ ఆదివారం మహాధర్నా నిర్వహించ తలపెట్టింది. ఈ ధర్నాకు బయలుదేరిన సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డు గాంధీనగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు ఎస్‌కే.రఫీ, నాయకులు బానోతు కేశవ్, నాగేశ్వర్‌రావును రూరల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం: మండలం నుంచి భువనగిరికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు అనంతుల ఆంజనేయులు, గ్రామశాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, నాయకులు పోలంపెల్లి వెంకటేశ్వర్లు, దున్నా సుధాకర్, మేకల గంగరాజు, కూరాకుల కృష్ణమూర్తి, జలీల్, కలకొండ పిచ్చయ్య, దొడ్డి నరసింహారావు, వీరగోవింద్, బొల్లం శ్రీనివాస్, దున్నా రవి, బుడే సాబ్, వీరబాబు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఆత్మకూర్.ఎస్: బీఆర్ఎస్ మండల నాయకులు మర్ల చంద్రారెడ్డి, కసగాని బ్రహ్మంగౌడ్, మిర్యాల వెంకటరెడ్డి, గునగంటి భిక్షం, గిలకత్తుల రాములు తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

తిరుమలగిరి: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్, నాయకులు రవీందర్, నరోత్తంరెడ్డి, బాబు, నరేశ్, నాని, లింగయ్య, ప్రవీణ్ తదితరులను అరెస్ట్ చేశారు.

నాగారం: బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెబోయిన మల్లేశ్, కన్నెబోయిన కుమార్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

నాగారంలో..

నడిగూడెంలో..

సూర్యాపేట రూరల్: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్.ఎస్: పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

హాస్టల్ నుంచి తప్పించుకున్న విద్యార్థి

- 36రోజులుగా యాదగిరిగుట్టలోనే బస
- గమనించని హాస్టల్ నిర్వాహకులు
- తిప్పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తండ్రి
- తల్లికి ఫోన్ చేసిన విద్యార్థి.. క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు
- హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తండ్రి డిమాండ్

తండ్రి చిలుక రాముతో విద్యార్థి నాని

యాదగిరిగుట్ట, జనవరి 12 : తోటి విద్యార్థులతో గొడవ, వసతి గృహంలో అధికారులకు భయపడిన ఓ విద్యార్థి హాస్టల్ నుంచి తప్పించుకుపోయాడు. హాస్టల్‌ను, తల్లిదండ్రులను విడిచి 36 రోజులపాటు యాదగిరిగుట్టలోనే ఓ దంపతులతో కలిసి బస చేశాడు. చివరకు తన తల్లికి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో సదరు విద్యార్థి సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరాడు. వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ మండలానికి చెందిన చిలుక రాము, రేణుక దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారి 12ఏండ్ల కొడుకు నానీ తిప్పర్తి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ 7వ తరగతి చదువుతున్నాడు. కొన్ని రోజులు ఇంటికి వెళ్లిన నానీని డిసెంబర్ 4న తల్లిదండ్రులు హాస్టల్‌లో వదిలివెళ్లారు. వారం రోజుల తర్వాత తల్లిదండ్రులు తన కొడుకును చూద్దామని హాస్టల్‌కు రాగా.. అక్కడ లేకపోవడంతో వార్డెన్‌ను ప్రశ్నించారు. నానీ హాస్టల్‌కు రాలేదని వార్డెన్ చెప్పగా.. విస్తుపోయిన విద్యార్థి తల్లిదండ్రులు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే.. డిసెంబర్ 6న హాస్టల్‌లో తోటి విద్యార్థులతో గొడవ జరుగడంతోపాటు హాస్టల్ అధికారులకు భయపడిన నానీ హాస్టల్ నుంచి తప్పించుకున్నట్లు వెల్లడించాడు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయం వద్దకు రాగా.. గజ్వేల్‌కు చెందిన గణేశ్, రేణుక దంపతుల కంటపడ్డాడు. వారు నానీని బుజ్జగించి తమ వెంట రైలులో తిరుపతికి తీసుకెళ్లారు. స్వామివారి దర్శనం అనంతరం రైలులోనే డిసెంబర్ 10న యాదగిరిగుట్టకు చేరుకున్నారు. కొండపైన బస్టాండ్‌లో నిద్రిస్తూ, కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో స్నానం చేసి అన్నదాన సత్రంలో అన్నం తింటూ ఉన్నారు. ఇలా 36 రోజులు గడిచింది. ఆదివారం ఉదయం అనుమానంగా ఉన్న దంపతుల నుంచి తప్పించుకున్న నానీ.. పక్కనే ఉన్న ఓ అమ్మాయి వద్దకు వెళ్లి తన తల్లికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. వెంటనే తండ్రి చిలుక రాము, కానిస్టేబుల్ సతీశ్‌తో కలిసి యాదగిరిగుట్టకు వచ్చారు. గుట్ట పోలీసులు బాలుడి వద్దకు చేరుకుని మద్యం సేవించి అనుమానంగా ఉన్న దంపతులు గణేశ్, రేణుకను అదుపులోకి తీసుకొని తిప్పర్తి పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి : రాము, విద్యార్థి తండ్రి

డిసెంబర్ 4న నా కుమారుడు నానీని తిప్పర్తి సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో స్వయంగా వదిలిపెట్టి వచ్చాను. వారం రోజుల తర్వాత వెళ్లి చూడగా మీ బాబు హాస్టల్‌కు రాలేదని అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేశారు. అప్పటి నుంచి మా బాబు ఆచూకీ కోసం వెతుకని చోటు లేదు. పైగా మీ బాబు మీ ఇంటి వద్దే తప్పిపోయాడని చెప్పాలని అధికారులు తమపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. మా బాబు సురక్షితంగా మా వద్దకు వచ్చాడు. ఒక వేళ ఏదైనా జరిగితే బాధ్యులెవరు. హాస్టల్‌కు వచ్చిన విద్యార్థులను తల్లిదండ్రుల్లా చూసుకోవాల్సిన అధికారులు ఇలా చేస్తే ఎలా?

క్రీడలతో స్నేహ బంధం మెరుగు : ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, జనవరి 12 : గ్రామీణ క్రీడా పోటీల వల్ల స్నేహ బంధాలు మెరుగుపడుతాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని దత్తప్పగూడెంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆదివారం గ్రామీణ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.

దత్తప్పగూడెంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

ముగ్గుల పోటీలు

భువనగిరి అర్బన్, జనవరి 12 : సంక్రాంతి పండుగ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గులను మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఇతర మహిళలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు.

భువనగిరి అర్బన్ : ముగ్గుల పోటీలో మహిళలు వేసిన ముగ్గులు

బహుమతులు ప్రదానం

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో యువ నాయకుడు బీమగోని సంతోశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీ య బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలను ఇచ్చా రు. పాల్గొన్న 120మందికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, నాయకులు సోమిరెడ్డి, రమేశ్, రాజు ఉన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో గల చందన స్కూల్‌లో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి ప్రారంభించారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు శారధ, దొడ్ల అండాలు, జయమ్మ పాల్గొన్నారు.

యాదగిరి పోరాటాలు చిరస్మరణీయం : మల్లేశం

ఆలేరు టౌన్, జనవరి 12 : మొరిగాడి యాదగిరి చేసిన ప్రజా పోరాటాలు చిరస్మరణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు. పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్య వైశ్య భవనంలో ఆదివారం మొరిగాడి యాదగిరి 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, మొరిగాడి చంద్రశేఖర్, విజయ్, అజయ్, మల్లేశ్, మహేశ్, రాజేశ్ ఉన్నారు.

యాదగిరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి : ఎల్లయ్య

భువనగిరి కలెక్టరేట్, జనవరి 12 : అండర్‌పాస్‌ను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈనెల 20న నిర్వహించే కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిలువేరు ఎల్లయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ వద్ద బైపాస్‌రోడ్డులో అండర్‌సాప్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ మండలంలో రామచంద్రాపురం గ్రామంలో విస్తృత ప్రచారం చేసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కో కన్వీనర్లు సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిలువేరు మధు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ సభ్యులు

సేంద్రియ వ్యవసాయం ద్వారానే ఆరోగ్య భారత్ : కిరణ్‌కుమార్

భువనగిరి కలెక్టరేట్, జనవరి 13 : సేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య భారత్ సాధించవచ్చని సేంద్రియ వ్యవసాయ నిపుణుడు కిరణ్‌కుమార్ అన్నారు. యంగ్ ఇండియా, యంగ్ లీడర్‌షిప్ వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీఓ ఆధ్వర్యంలో పట్టణంలోని రాయగిరిలో ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ చావా రాజ్‌కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ ఏంపాల కొండల్‌రెడ్డి, తాడూరి శ్రవణ్‌కుమార్, శ్రవణ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సేంద్రియ వ్యవసాయ నిపుణుడు కిరణ్‌కుమార్

నేటి పోలీస్ గ్రీవెన్స్ రద్దు

నీలగిరి, జనవరి 12 : సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్‌ను రద్దు చేసినట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సంప్రదాయానికి ప్రతీక అయిన భోగి, సంక్రాంతి పండుగల నేపథ్యంలో గ్రీవెన్స్‌ను రద్దు చేసినందున ప్రజలు వినతులు అందించేందుకు ఎస్పీ కార్యాలయానికి రావద్దని సూచించారు. తదుపరి తేదీని జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రకటిస్తుందని తెలిపారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

చండూరు, జనవరి 12: మండలంలోని నేర్మట గ్రామ మాజీ సర్పంచ్ నారపాక శంకరయ్య తల్లి సరమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎంపీపీ తోకల వెంకన్న గ్రామానికి వెళ్లి సరమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు పెదగోని వెంకన్న, మాజీ ఎంపీటీసీ కావలి మంగమ్మాప్రసాద్, బుర్కాల శ్రీను, పనస లింగస్వామి, గాలెంక కృష్ణయ్య, స్వామి, ఎల్లయ్య ఉన్నారు.

ఎస్‌టీయూ డైరీ ఆవిష్కరణ

రామగిరి, జనవరి 12: ఎస్‌టీయూటీఎస్ –2025 డైరీని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం నల్లగొండలోని కలెక్టరేట్ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమం ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొనకంచి వీరరాఘవులు, తండు భానుప్రకాశ్‌గౌడ్, నాయకులు రమేశ్, వీరాంజనేయులు, ఉదయరాణ, జాన్‌ఖాన్, ప్రమీల పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, జనవరి 12: మండలంలోని తక్కెళ్లపాడు నుంచి అశోక్ లేలాండ్ వాహనంలో ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్న 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వాహనంలో 80 బస్తాల్లో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండడంతో పట్టుకున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. వాహనం డ్రైవర్ మచ్చ రవిని అదుపులోకి తీసుకొని విచారించగా పోతినేని శ్రీనివాస్‌రావు బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దేవరకొండలో..

చందంపేట(దేవరకొండ), జనవరి 12 : దేవరకొండ మీదుగా నాగర్‌కర్నూల్ జిల్లాకు తరలిస్తున్న 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం దేవరకొండ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు డీటీసీఎస్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడికి కిషన్‌రెడ్డి పరామర్శ

శాలిగౌరారం, జనవరి12 : బీఆర్ఎస్ తిరుమలరాయినిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కర్రె సైదులు తాత సూరయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ఆదివారం గ్రామానికి వెళ్లి సూరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ వడ్లకొండ భిక్షం, వాడపల్లి జగన్, కూరం వెంకన్న ఉన్నారు.

సూరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కిషన్‌రెడ్డి

బెల్లి యాదయ్యకు అలిశెట్టి ప్రభాకర్ స్మారక అవార్డు

రామగిరి/నకిరేకల్, జనవరి 12: ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకుడు డాక్టర్ బెల్లి యాదయ్యకు అలిశెట్టి ప్రభాకర్ పురస్కారం లభించింది. ఆదివారం కరీంనగర్‌లోని పిలింభవన్‌లో నిర్వహించిన అలిశెట్టి స్మారక రాష్ట్ర స్థాయి పురస్కార సభలో ప్రెస్ అకాడమి మాజీ అధ్యక్షుడు అల్లం నారాయణ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, అలిశెట్టి పురస్కార కమిటీ సభ్యులు గాజోజు నాగభూషణం, కూకట్ల తిరుపతి, అన్నవరం దేవేందర్, బూర్ల వెంకటేశ్వర్లు, సీవీకుమార్, కందుకూరి అంజయ్య, ప్రజాగాయకుడు చింతల యాదగిరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బెల్లి యాదయ్యకు అవార్డు అందిస్తున్న అల్లం నారాయణ

గ్రామపంచాయతీ ట్రాక్టర్ బోల్తా.. కార్మికుడి మృతి

మాడ్గులపల్లి, జనవరి 12: అదుపుతప్పి గ్రామపంచాయతీ ట్రాక్టర్ బోల్తా పడగా.. మల్టీ పర్పస్ వర్కర్ మృతి చెందిన ఘటన మండలంలోని ఆగామోత్కూర్ ఆవాస గ్రామం చిన్నగూడెంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన గంజి పాపయ్య (40) నామా ఆదామ్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ద్వారా చిన్నగూడెం గ్రామంలో నీటిని సరఫరా చేసేందుకు ఆదివారం ఉదయం వెళ్లారు. తిరిగి ఆగామోత్కూర్‌కు వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. దాంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులకు అక్కడికి వెళ్లి జేసీబీ సాయంతో ట్రాక్టర్‌ను సరిచేసి దాని కింద ఇరుక్కున్న పాపయ్య, ఆదామ్‌ను మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించి వైద్యులు పాపయ్య అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. గాయపడిన ఆదామ్‌కు చికిత్స అందిస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

మిర్యాలగూడ, జనవరి 12: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని చిల్లాపురం గ్రామంలో ఆదివారం రైస్ మిల్లర్, చిల్లాపురం గ్రామ రామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లికంటి అనూషా రేణుబాబు, కంచనపల్లి రమణాశ్రీనివాస్, నాయకులు జాజుల నాగయ్య, మల్లికంటి అంజయ్య, లక్ష్మీనారాయణ, రాయవరపు రాంబాబు, మోత్కూరి సైదాచారి, అనుముల సతీశ్, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

లింగాయత్ బలిజ సంఘం అధ్యక్షుడిగా రామ్‌శివకుమార్

రామ్ శివకుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట, జనవరి 12 : వీరశైవ లింగాయత్ నూతన మండల కమిటీని మండలకేంద్రంలో ఆదివా రం జరిగిన సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. గౌరవ అధ్యక్షుడిగా ఆళ్ల సంతోశ్‌కుమార్, అమిరిశెట్టి భద్రప్ప, అధ్యక్షుడిగా శ్రీరామ్‌శివకుమార్, ఉపాధ్యక్షులుగా మోకాళ్ల వీరప్ప, గోధుమల సంగప్ప, ప్రధానకార్యదర్శిగా ఏనూతల రమేశ్‌తో పాటు ఇతర సభ్యులుగా తదితరులను ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గుండాల, జనవరి 12 : మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంపురం గ్రామానికి చెందిన వనమోజు సందీప్‌కృష్ణ (18) హైదరాబాద్‌లో డిప్లమో చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సెలవులు రావడంతో ఇంటికి వచ్చాడు. ఆదివారం ద్విచక్ర వాహనంపై మాసాన్‌పల్లి నుంచి సీతారాంపురం వైపు వస్తుండగా.. ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. దాంతో తీవ్ర గాయాలైన సందీప్‌కృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. సందీప్ కృష్ణ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సందీప్ కృష్ణ (ఫైల్)

జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ

భువనగిరి అర్బన్, జనవరి 12 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహాన్ని జిట్టన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతుబజార్ సమీపంలో ఏర్పాటు చేశారు. ఆదివారం ఆ విగ్రహాన్ని ఎమ్మెల్సీ కోదండరామ్, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు చిలుగురి సత్తిరెడ్డి, రత్నపురం శ్రీనివాస్, నీలం క్రాంతిరెడ్డి, దాసరి శ్రీనివాస్, దండెబోయిన నవీన్, దర్గాయి గణేశ్, నర్సింహ, బరిగే శంకర్, అర్జున్‌రెడ్డి, సతీశ్, నీల భాను, రాజు యాదవ్ పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కోదండరామ్, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

అనాథాశ్రమానికి ఫ్రిజ్ బహూకరణ

భువనగిరి అర్బన్, జనవరి 12 : దివంగత జనగాం భావన జ్ఞాపకార్థం భువనగిరి పట్టణానికి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహాచారి యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోగల అమ్మఒడి అనాథాశ్రమానికి ఆదివారం రిఫ్రిజిరేటర్‌ను బహూకరించారు. సందర్భంగా ఆశ్రమ కన్వీనర్ చింతకింది దివ్య మాట్లాడుతూ దాతల సహకారం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం, ధనంజనేయులు పాల్గొన్నారు.

అమ్మఒడి అనాథాశ్రమానికి రిఫ్రిజిరేటర్‌ను అందిస్తున్న 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవితానర్సింహాచారి

గీత కార్మికుడికి ఆర్థికసాయం

వలిగొండ, జనవరి 12 : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుండాల రమేశ్ ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి ఆదివారం బాధితుడిని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో భిక్షపతి, విష్ణుచారి, సురేందర్, సత్యనారాములు, శేఖర్‌రెడ్డి, మచ్చేందర్ పాల్గొన్నారు.

రమేశ్‌కు ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కిరణ్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన ఇట్టమోని బాలరాజు ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేశ్ ఆదివారం ఆయన్ను పరామర్శించి ఫౌండేషన